జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం, ఏప్రిల్ 27, 2024 పేజీలు : 9



# రెండవ దశ ర్యాండమైజేషన్ పూర్తి

- కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్
- ఎన్నికల పరిశీలకులతో కలిసి రెండవ దశ పోలింగ్ సిబ్బంది
- ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 26: జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ధర్మారం మండలంలోని 53 పోలింగ్ కేంద్రాల సిబ్బందిని ఇక్కడి నుండి కేటాయించడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి రెవెన్యూ జిల్లాలో మొత్తం 763 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఓపిఓ లను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు ప్రకారం 20 శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 290 పోలింగ్ కేంద్రాలకు 342 పోలింగ్ బృందాలను, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 260 పోలింగ్ కేంద్రాలకు 306 పోలింగ్ బృందాలను, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 160 పోలింగ్ కేంద్రాలకు 188 పోలింగ్ బృందాలను, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ధర్మారం మండలంలో ఉన్న 53 పోలింగ్ కేంద్రాలకు 62 మంది పోలింగ్ బృందాలను పారదర్శకంగా ఎన్.ఐ.సి. సాఫ్ట్వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్, బి.గంగయ్య, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్, డీఈవో మాధవి, ఎన్ఐసి ఉపసంచాలకులు అనిల్, సిబ్బంది అజీమ్, ఈడియం కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి సర్కార్‌ను ముట్టుకోవడం ఎవరికీ సాధ్యం కాదు

- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి
- కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- బీజేపీ, బీఆర్ఎస్ లు ఒరిగిందేమీలేదు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఏప్రిల్ 26, (ప్రజాజ్యోతి): వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ ను ముట్టుకోవడం మీ వల్ల కాదని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేంద్ర రావు గెలుపుకు ప్రతి ఒక్కరూ సైనికుల్ల పనిచేయాలన్నారు. దేశంలో మొదటి విడత ఎన్నికలు పూర్తయిన తర్వాత ప్రజానాడి భాజపాకి వ్యతిరేకంగా ఉందని తెలిసి నరేంద్ర మోడీలో ఫ్రస్టేషన్క్ లోనై గతంలో దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని తెలిసి ప్రధాని హోదాను మరిచి ఇష్టానుసారం మాట్లాడుతున్నారన్నారు. ముస్లింలకి ఆస్తి పంచుతారని అనడం, తాళిబొట్లు లాక్కుంటారని బిజెపి మాట్లాడే మాటలు చూస్తే బీజేపీకి ఓడిపోతామని భయం పట్టుకుందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగన్ని అమలు చేస్తానని ప్రమాణం చేసిన నరేంద్ర మోడీ భాగోద్వేగాన్ని రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని అన్నారు. జన్ దన్ ఖాతాల్లో 15 లక్షలు వేస్తామని మోసం చేశారని, జీఎస్టీ పేరిట పేద ప్రజలను దోచుకుంటున్నారని ఎన్నికల్లో బిజెపి వారు మతాన్ని అడ్డుపెట్టుకొని గెలవాలని చూస్తుందన్నారు. శ్రీరాముడు అందరివాడు, ఆదర్శమూర్తి మన ప్రాంతం సుభిక్షంగా ఉండాలని మన తాత ముత్తాతల కాలం నుండి శ్రీరాముడికి కళ్యాణం చేస్తున్నామని శ్రీరాముని కొలుస్తున్నామన్నారు. త్రేతాయుగం నుండి కోలుస్తున్న శ్రీరాముడికి మొన్న స్థాపించిన బిజెపి వారికి ఏం సంబంధం అని ప్రశ్నించారు. బిజెపి వారు రాముడి అక్షింతలతో, రాముడి పేరుతో రాజకీయం చేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేసి తీరుతానని అన్నారని, అది సాధ్యం కాదని హరీష్ రావు అనే

మిగతా 2లో..

## టియూడబ్ల్యూజెహెచ్ 143 అధ్యక్షుడు రఫీక్ సహకారంతో...



### మై వేములవాడ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు సాయం

### అన్నదానం, రగ్గులు, గొడుగుల పంపిణీ



*వేములవాడ, ఎప్రిల్ 26, (ప్రజాజ్యోతి): వేములవాడ టియూడబ్ల్యూజెహెచ్ 143 అధ్యక్షుడిగా మహమ్మద్ ఎన్నికైనందుకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అందించిన సహకారంతో దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష్మీగణపతి కాంప్లెక్స్ ముందు, రాజన్న ఆలయం, భీమేశ్వర ఆలయం వద్ద ఉన్న పేదలకు, అన్నార్తులకు అన్నదాన, రగ్గుల పంపిణీ, గొడుగుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా మహమ్మద్ రఫీక్ ఎన్నికైనందున సందర్భంగా అందించిన సందర్భంగా పేదలకు సాయం అందించడం జరిగిందని పేర్కొన్నారు. జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, వీరి మిత్రబృందం, జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు సహకారంతో నిర్విఘ్నంగా సేవలు సాగిస్తున్నామని తెలిపారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, గంప మహేష్, ఈశ్వరగారి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.*

## పక్కాగా పోలింగ్ సిబ్బంది సెకండ్ రాండమైజేషన్

కలెక్టర్ పమేలా సత్పతి

రాండమైజేషన్ ప్రక్రియను పర్యవేక్షించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు



2లో..

## యశోద'లో మహిళ గుండెకు ఆపరేషన్ లేకుండా అరుదైన చికిత్స

- ఆరోగ్యకరమైన జీవనశైలితో గుండె ప్రమాదాలను నివారించవచ్చు
- అందుబాటులో ఆపరేషన్ లేకుండా అధునాతన చికిత్సలు
- సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్
- డాక్టర్ కుచులకంటి ప్రమోద్ కుమార్



ప్రజాజ్యోతి ,కరీంనగర్ బ్యూరో: హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో అత్యంత అరుదైన గుండె శస్త్రచికిత్స చేసి, ఓ మహిళకు కొత్త జీవితాన్ని అందించినట్లు సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కుచుల కంటి ప్రమోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్‌లోని యశోద హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన

మిగతా 2లో..

## రియల్ ఎస్టేట్ దందాపై ముఖ్యమంత్రికి పిర్యాదు

### జమ్మికుంట మాజీ మార్కెట్ ఛైర్మన్ తుమ్మేటి



జమ్మికుంట, ఏప్రిల్26( ప్రజా జ్యోతి): హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములను కబ్జా చేశారు. అక్రమ లేఅవుట్ చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై, వీరికి సహకరిస్తున్న సంబంధిత అధికారులపై సమగ్ర విచారణ జరిపించాలంటూ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలతోపాటు, పలు గ్రామాల్లో రైతుల వద్ద తక్కువ ధరలకు భూములు కొన్న కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లేఔట్ చేస్తూ ప్లాట్లను విక్రయిస్తున్నారని చెప్పారు. బోర్నపల్లి గ్రామ పరిధిలో సర్వే నంబర్ 324 లో వ్యవసాయ భూముల్లో నాలా పర్మిషన్ లో తక్కువ భూమి చూపి ఎక్కువ ప్లాట్లు విక్రయిస్తున్నారని, వీరికి రెవెన్యూ అధికారులు సహకరించడంతో పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుందని ఆరోపించారు.కరీంనగర్ జిల్లా జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములను కబ్జా చేశారు. అక్రమ లేఅవుట్ చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై, వీరికి సహకరిస్తున్న సంబంధిత అధికారులపై సమగ్ర విచారణ జరిపించాలంటూ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలతోపాటు, పలు గ్రామాల్లో రైతుల వద్ద తక్కువ ధరలకు భూములు కొన్న కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లేఔట్ చేస్తూ ప్లాట్లను విక్రయిస్తున్నారని చెప్పారు. బోర్నపల్లి గ్రామ పరిధిలో సర్వే నంబర్ 324 లో వ్యవసాయ భూముల్లో నాలా పర్మిషన్ లో తక్కువ భూమి చూపి ఎక్కువ ప్లాట్లు విక్రయిస్తున్నారని, వీరికి రెవెన్యూ అధికారులు సహకరించడంతో పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుందని ఆరోపించారు.

## రైతు రుణమాఫీ వెంటనే చేస్తే ఎంపీ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకుంట

నిజామాబాద్ టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ వెంటనే చేస్తే నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకుంటనాని బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ, వేముల కుర్తి, గోదుర్ గ్రామాల్లో జగిత్యాల జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విధ్యసాగర్ రావు,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో కలిసి, కార్నర్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం10సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చెందిందని రైతులు అన్ని వర్గాల ప్రజలు ఆనందించే సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి రైతులను మహిళలను మోసం చేస్తున్నారన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఎంపీ అభ్యర్థులను గెలిపిస్తే పార్లమెంట్లో తెలంగాణ రాష్ట్ర ఎంపీల గళం వినిపించి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం పలు గ్రామాల్లో బాజిరెడ్డిని, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంధ్యని శాలువా పూలమాలలతో సత్కరించి గ్రామంల్లోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాజల భీమేశ్వరి, సర్పంచులు సున్నం నవ్యశ్రీ, దోంతుల శ్యామల,వైస్ ఎంపీపీ నోముల లక్ష్మరెడ్డి, నాయకు లు ఎల్లాల దశరథ్ రెడ్డి ,సున్నం సత్యం, పోతరాజు శివరా జం, దోంతుల తుకారం, దోమకొండ చిన్న రాజన్న, కంఠం రమేష్, జాజాల జగన్ రావు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పక్కాగా పోలింగ్ సిబ్బంది సెకండ్ రాండమైజేషన్

కరీంనగర్, ఏప్రిల్ 26, (ప్రజాజ్యోతి): పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది సెకండ్ రాండమైజేషన్ పక్కాగా నిర్వహించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోలింగ్ సిబ్బంది సెకండ్ రాండనైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా నిర్వహించారు. ఈ ప్రక్రియను కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా పర్యవేక్షించారు. సాఫ్ట్వేర్ పనితీరు.. పోలింగ్ సిబ్బంది అలాట్మెంట్ వివరాలను టెక్నికల్ మేనేజర్ ను పరిశీలకులు అడిగి తెలుసుకున్నారు. ఎంత మందిని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కేటాయించారని వివరంగా తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పోలింగ్ సిబ్బందిని సెకండ్ రాండనైజేషన్ ద్వారా అలాట్ చేశామని పేర్కొన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఓపీఓ లను మొత్తం 5066 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అలాట్ చేశామని చెప్పారు. వీరికి ఎన్నికల విధులపై శిక్షణ కార్యక్రమం త్వరలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాధ్యత యుతంగా అధికారులు విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, కరీంనగర్,



సిరిసిల్ల అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఆర్ఓ పవన్ కుమార్, సీపీఓ కొమురయ్య, డీఐఓ శివరాములుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సర్కార్ ను ముట్టుకోవడం ఎవరికీ సాధ్యం కాదు

మొదటి పేజీ తరువాయి..

మాటలు చూస్తే వారు రైతులకు రుణమాఫీ కాకుండా చేయాలని చూస్తున్నారన్నారు. హరీష్ రావు రైతు రుణమాఫీ పై సవాల్ చేస్తూ ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని అన్నారని హరీష్ రావు తన రాజీనామా పత్రాన్ని సిద్ధం చేసుకోవాలని ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ బిజెపి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. గత పాలకులు మన ప్రాంతాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని వేములవాడ వెనక బాటుతనానికి కారణమయ్యారని ఆరోపించారు. ఎన్నికల రాగానే నాన్ లోకల్ నాయకులు మార్నింగ్ వాక్ ల పేరిట వస్తున్నారని మన ప్రాంత ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారంతా ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసినప్పటినుండి మంత్రులంతా సమన్వయంతో అప్పులకుప్పగా ఉన్న రాష్ట్రాన్ని ఒక గాడిలో పెడుతూ, ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీకున జీతాలు చెల్లిస్తున్నారని, రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని, 10 లక్షల ఆరోగ్యశ్రీని పెంచామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని,500 కె సిలిండర్ ఇస్తున్నామని పేర్కొన్నారు. పేద ప్రజలకు ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రజా




ప్రభుత్వాన్ని కూలదోస్తామని వారు అనే మాటలు చూస్తే చాలా విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు తమకు బుద్ధి చెప్పిన కానీ గోతికాడి నక్కల చూస్తున్నారని అయినా ప్రజా ప్రభుత్వాన్ని పడగొట్టడం మీ వల్ల కాదని మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందన్నారు. గత ఎన్నికల్లో 39 స్థానాల్లో గెలిచిన ఎమ్మెల్యేల్లో కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదని మనోధైర్యం కోల్పోయి ఎంపీలు ఎమ్మెల్యేలు ఇతర పార్టీల్లో చేరుతుంటే ఇంకా మేము అధికారంలోకి వస్తామని మేకపోతు గాంబిర్యం ప్రదర్శిస్తున్నారన్నారు. అధికారం పోయాక కెసిఆర్ బస్సు యాత్ర మొదలు పెట్టారని గత 10 సంవత్సరాలు ప్రగతి భవన్ ఫామ్హౌస్ కి పరిమితమై నేడు అధికారం పోగానే ప్రజలు గుర్తు వస్తున్నారని వారి తీరు చూస్తుంటే 100 ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు బయలుదేరినట్లుందన్నారు. మీ పార్టీలో నుండి తెలంగాణ పదాన్ని తీసేసినప్పుడే తెలంగాణ ప్రజల పేగు బంధం నుండి మీరు దూరమయ్యారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలన్నారు. గతంలో ఏ విధంగానైతే మీ మధ్యలో ఉన్నానని, ప్రస్తుతం కూడా అలాగే ఉన్నానని ఇక్కడి ప్రాంతంలో ఏమైనా సమస్యలు ఉంటే త్వరలోనే పరిష్కరించుకుందాం అన్నారు. అర్బన్ మండల పరిధిలో గతంలో వచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ మొత్తంలో వచ్చేలా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రం రాజు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కత్తి కనకయ్య, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెర్ల మల్లేశం, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఇటిక్యాల లింగయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బోనాల రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఈర్నాల గణేష్, వైస్ ఎంపీపీ వనపర్తి దేవరాజు, ఎంపీటీసీ లు బాస రాజశేఖర్ గాలిపల్లి సువర్ణస్వామి, వనపట్ల ప్రభాకర్, ఎర్రం సత్తయ్య, ఎర్రం ఆగయ్య,కుర్మ రవి, మారం రాములు, మధు పలు గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### యశోద'లో మహిళ గుండెకు

# ఆపరేషన్ లేకుండా అరుదైన చికిత్స

మొదటిపేజీ తరువాయి..

విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరిఖనికి చెందిన నరెడ్ల సుజాత, ఏడాదికాలంగా దగ్గుతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితిలో 8 నెలల క్రితం సోమాజిగూడలోని తమ ఆస్పత్రికి వచ్చిందన్నారు. ఆమెకు పరీక్షలు నిర్వహించగా గుండెకు సంబంధించిన అయోట పైప్ ఉబ్బిపోయి బాధపడుతుందని తెలిసిందన్నారు. ఆమెకు అధునాతన చికిత్స ద్వారా అయోటిక్ స్టంట్ వేసి ఆమెను కాపాడినట్లు తెలిపారు. ఆపరేషన్ లేకుండా గుండె వాల్వులను కూడా రిప్లేస్మెంట్ చేస్తున్నామన్నారు. ఇటీవల కార్డియాక్ అరెస్టుల సంఖ్య పెరుగుతుందన్నారు. దీనికి ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో పాటు, ధూమపానం మద్యపానం ఆరోగ్యకరమైన జీవనశైలి లేకపోవడమని పేర్కొన్నారు. వైద్య విధానంలో అడ్వాన్సుడ్ పరీక్షలతో పాటు అధునాతన చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యకరమైన జీవితాన్ని జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. యశోదలో కార్డియాలజీ టీం ఉందని ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకొని ,రోగులకు నాణ్యమైన చికిత్స నుఅందిస్తూ మెరుగైన ఫలితాలను సాధిస్తున్నట్లు తెలిపారు. ఏ హాస్పిటల్లో నైతే ఎక్కువ సంఖ్యలో రోగులకు చికిత్సలను అందిస్తారో ఆ హాస్పిటల్ లో చికిత్స తీసుకోవడం ద్వారా విజయవంతమైన ఫలితాలు పొందవచ్చని పేర్కొన్నారు. తాము అందించిన చికిత్స ద్వారా సుజాత పూర్తిగా కోలుకొని, 8 నెలలుగా ఆరోగ్యంగా జీవిస్తోందన్నారు. గుండె వైఫల్యం అనేది అతికొద్ది మందిలో మాత్రమే వస్తుందని, అప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని పేర్కొన్నారు. అన్ని రకాల వైద్యులు, అధునాతన వైద్య సదుపాయాలు యశోద ఆస్పత్రిలో ఉండటం వల్లే ఇలాంటి ఆపరేషన్లు విజయవంతం అవుతున్నాయని తెలిపారు. ముప్పై సంవత్సరాలు దాటిన వారు సిటీ కరొనరి యాంజియోగ్రామ్ చేసుకుంటే ఐదేళ్లు వరకు హ్యాపీగా జీవించవచ్చన్నారు. అనంతరం సుజాత మాట్లాడుతూ.. తాను బతుకుతానని అనుకోలేదని, యశోద ఆస్పత్రి వైద్యులు అందించిన అధునాతన వైద్యంతో ఇప్పుడు సాధారణ జీవితాన్ని గడపడం సంతోషంగా ఉందన్నారు. గోదావరిఖని కరీంనగర్ హైదరాబాద్ ఇలా పలుచోట్ల ఎన్నో ఆసుపత్రులను మూడు నెలపాటు తిరిగిన కూడా ఎవరు సరైన పరిష్కారం అందించకపోగా ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలని 25 నుంచి 30 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. యశోద ఆసుపత్రిలో ఆపరేషన్ లేకుండా ఎటువంటి ఇబ్బంది లేకుండా తక్కువ ఖర్చులో చేశారు.తనకు యశోద ఆసుపత్రి వైద్యులు పునర్జన్మను అందించారని డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.



## మహేష్‌ను శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేసిన సీఐ నీలం రవి




మల్యాల, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) మల్యాల మండల కేంద్రానికి చెందిన బావు మహేష్(19) తండ్రి తిరుపతి పై 2018 సంవత్సరంలో పలు సెక్షన్లలో కేసు నమోదు కాగా మహేష్ కేసు నుండి తప్పించుకోవడానికి బయటి దేశం వెళ్ళి శుక్రవారం ఇండియాకి తిరిగి వస్తున్నాడున్న సమాచారంతో డిఎస్పి రఘు చందర్ ఆదేశాలతో సీఐ నీలం రవి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేసి నేరస్తుడిని కోర్టు లో హాజరుపరచారు. కేసులోని మిగిలిన నేరస్తులైన ఎండి సాజిత్ ఖాన్,దోక సాయి గణేష్ మరియు బొట్ల సాగర్ లను గతంలోనె కోర్టులో హాజరు పరిచారు.

# బీజేపీ అంటే భారతీయ ఆత్మ

**ఐఎన్ సీ అంటే.. ఇటలీ నేషనల్ కాంగ్రెస్..**
**బ్రిటీషోడు స్థాపించిన పార్టీ కాంగ్రెస్..**
**బీజేపీ వ్యవస్థాపకులు వాజ్ పేయి, అద్వానీ.**
**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మీ ఆస్తుల్లో 55 శాతం గుంజుకోవడం ఖాయం..**
**ఆ పార్టీ అగ్రనేత శ్యాంపిట్రోడాయే మాటలే ఇందుకు నిదర్శనం.**
**కేసీఆర్ తెలంగాణ ఆత్మ కాదు రాష్ట్రానికి పట్టిన శని.**
**జూన్ 4న బీఆర్ఎస్ కు పాతరేసి కాళోజీ మాటలను నిజం చేస్తాం**
**దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడు తున్నది మోదీ ప్రభుత్వమే**
**అంబేద్కర్ ను అవమానించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ లను బుద్ధి చెప్పండి.**
**మానకొండూరు 'దళిత సమ్మేళనం'లో బండి సంజయ్ హాట్ కామెంట్స్**





ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఐఎన్ సీ అంటే ''ఇటలీ నేషనల్ కాంగ్రెస్'' అని ఎద్దేవా చేశారు. అసలు కాంగ్రెస్ పార్టీ ఇండియాది కాదని, బ్రిటోషోడు స్థాపించారని చెప్పారు. అలన్ ఆక్టేవియన్ హ్యూమ్ అనే బ్రిటీష్ సివిల్ సర్వంట్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన విషయాన్ని గుర్తు చేశారు. ''బ్రిటీష్ పార్టీని ఇటలీ నేత ఏలుతున్నరని.... పేరులోనే భారతీయతను సంతరించుకున్న పార్టీ బీజేపీ. ఈ దేశ ముద్దు బిడ్డలు వాజ్ పేయి, అద్వానీ స్థాపించిన పార్టీ బీజేపీ. మరి కాంగ్రెస్ లో భారతీయత ఎక్కడుంది?''అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ను ఏలుతున్న గాంధీ కుటుంబం డూప్ అని... మహాత్మా గాంధీ అసలు సిసలైన గాంధీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పొరపాటున అధికారంలోకి వస్తే.. పేదలు సహా ఎవరు చనిపోయినా... వారి ఆస్తిలో 55 శాతం కాంగ్రెస్ గుంజుకోవాలని కుట్ర చేస్తోందని ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ విదేశాంగ విభాగం ఇంఛార్జీ శ్యాం పిట్రోడా స్పష్టం చేశారని గుర్తు చేశారు. మోదీ హయాంలోనే దేశానికి, ధర్మానికి రక్ష అని చెప్పిన బండి సంజయ్.. ఈ దేశంలో శాంతిభద్రతలు కొనసాగుతున్నాయంటే... దేశం సురక్షితంగా ఉందంటే అది మోదీ చలువేనని ఏ జవాన్ ను అడిగినా చెబుతారని పేర్కొన్నారు. శుక్రవారం బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మానుకొండూరులో నిర్వహించిన 'దళిత సమ్మేళనం'కు బండి సంజయ్ తోపాటు ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ అధ్యక్షులు కొప్పు భాష, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, రాష్ట్ర నాయకులు సురేష్, శ్రీనివాస్, సొల్లు అజయ్ వర్మ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దళిత సమ్మేళనంలో బండి సంజయ్ ప్రసంగిస్తు. 57 ఏళ్ల దేశాన్ని పాలించిన పార్టీ ఏనాడూ దళితుల అభ్యున్నతికి పనిచేయలేదు. బీజేపీ పార్లమెంట్ లో దళితుల హక్కులపై మాట్లాడుతున్న అంబేద్కర్ ను అడ్డుకున్న వ్యక్తి జవహార్ లాల్ నెహ్రూ. రాజీనామా చేసి బయటకు వచ్చి పోటీ చేస్తే అనేక కుట్రలు చేసి అంబేద్కర్ ను ఓడించి దారుణంగా అవమానించిన పార్టీ కాంగ్రెస్. అంబేద్కర్ మరణిస్తే ఆయన పార్థివదేహాన్ని ఢిల్లీలో ఉంచకుండా ముంబయి తరలించి అవమానించిన పార్టీ కాంగ్రెస్. ఎన్నికలప్పుడే తప్ప ఏనాడూ దళితులను పట్టించుకోని మోసపూరిత పార్టీ కాంగ్రెస్ అని తెలియజేశారు. తెలంగాణ వస్తే దళితుడిని సీఎం చేస్తానని హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కేసీఆర్ దళితులను మోసం చేశారు. మాట ఇస్తే తల నరుక్కుంటానే తప్ప మాట తప్పనన్న కేసీఆర్ ఎన్నడైనా మాట మీద నిలబడ్డారా? దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని ఓట్లు దండుకుని చివరకు అభివృద్ధి పేరుతో దళితుల భూమినే గుంజుకున్న చోర్ కేసీఆర్. అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు కూడా హాజరుకాని అహంకారి కేసీఆర్. ఆనాడు కనీసం దళిత సంఘాలు కేసీఆర్ ను నిలదీయకపోవడం బాధాకరం అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని తూ.చ తప్పకుండా అమలు చేసే పార్టీ బీజేపీ. రాజ్యాంగాన్ని మారుస్తామని ఏ ఫాల్తుగాడు అన్నా సహించేది లేదు.. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న మహానేత మోదీ. ప్రధాని పదవి అంబేద్కర్ భిక్షేనని నిండు పార్లమెంట్ లో చాటి చెప్పిన నేత మోదీ. పూచీకత్తు లేకుండా బ్యాంకుల ద్వారా రూ.5 కోట్ల రునాలిస్తూ... ప్రతి ఏటా 1.25 లక్షల మందిని పారిశ్రామిక వేత్తలుగా మారుస్తున్న ప్రభుత్వం బీజేపీదే. కాంగ్రెస్ హయాంలో 50 మందికి మించి విదేశీ విద్యను అభ్యసించే అవకాశం లేకపోతే.. ఆ సంఖ్యను వందల్లో పెంచిన నాయకుడు మోదీ. విద్యార్థుల స్కాలర్ షిప్పుల కోసం రూ.50 వేల కోట్లను కేటాయించిన సర్కార్ మోదీదే. ఆ స్కాలర్ షిప్పుల సొమ్ములో 40 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరినా కేసీఆర్ పట్టించుకోలే. నేరుగా తనకే దళితుల సొమ్ము ఇవ్వాలని కండిషన్ పెట్టి దళితులను చదువుకు దూరం చేసిన దుర్మార్గుడు కేసీఆర్. అందుకే కేసీఆర్ కు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారన్నారు. ఇందిర అభయ హస్తం పేరుతో ఎన్నికల మేనిఫెస్టోలో ఒక్కో ఎస్సీ కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సాయం చేస్తాం.. ఇందిరమ్మ పథకం పేరుతో ఇంటి జాగా, రూ.6 లక్షల సాయం చేస్తాం' అని హామీ ఇచ్చి మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. బీజేపీ ఏనాడూ హామీ ఇవ్వకపోయినా దళితుడు రామ్ నాథ్ కోవింద్ ను, గిరిజన ఆదివాసీ పేద మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 27 మంది బీసీలను కేంద్ర మంత్రులుగా చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదే. అంతకుముందు 57 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ఏనాడైనా దళితులను రాష్ట్రపతి చేసిందా? పెద్ద ఎత్తున దళితులకు కేబినెట్ లో చోటు కల్పించిందా? సమాధానం చెప్పాలే ఇగ కేసీఆర్ అంటడు... తెలంగాణ అంటేనే కేసీఆర్ అట. తెలంగాణ కోసమే పుట్టిండట. ఆయన గుండెనిండా తెలంగాణ ప్రజలే ఉన్నరట... సిగ్గుండాలే.. అధికారంలో ఉన్నన్నాళ్లు తెలంగాణ ప్రజలను రాచి రంపాన పెట్టినవ్. ఉద్యోగాలు అడిగితే నిరుద్యోగులపై లాఠీ ఛార్జీ చేయించి జైల్లో పెట్టించినవ్. పేపర్ లీకేజీతో 30 లక్షల మంది నిరుద్యోగులను రోడ్డున పడేసినవ్. రైతులు వడ్ల కల్లాలపై గుండె పగిలి చస్తుంటే కనికరించని కఠినాత్ముడివి. వానలతో పంట నష్టపోతే పైసా చేయని దుర్మార్గుడివి. మద్యాన్ని ఏరులై పారించి మహిళల పుస్తెల తాడు తెంచిన నీచుడివి... నువ్వు తెలంగాణ ఆత్మవా?... తెలంగాణకు పట్టిన శనివి. అందుకే కర్రు కాల్చి వాత పెట్టినా నీకు సిగ్గు రాలేదు. కాళోజీ చెప్పినట్లుగా పరాయోడు మోసం చేస్తే పొలిమేర దాకా తరిమికొట్టమన్నడు.. సొంతోడు మోసం చేస్తే పాతపెట్టమన్నడు కదా. తెలంగాణను దోచుకున్న ఆంధ్రా పాలకులను తరిమికొట్టి పొలిమేర దాటించినం. ఇగ బీఆర్ఎస్ ను పాతరేసే టైమొచ్చింది. జూన్ నెల 4న ఆ పార్టీని గొయ్యి తీసి వెయ్యి అడుగుల లోతున పాతరేసేందుకు 4 కోట్ల తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. దయచేసి కరీంనగర్ నుండి పోటీ చేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నడైనా మీ వద్దకు వచ్చారా? మీ కోసం ఎన్నడైనా పోరాడారా? నేను ప్రజల కోసం చేసిన పోరాటాలేమిటో... వాళ్లు చేసిన పోరాటాలేమిటో బేరీజు వేయండి. ఎవరికి ఓటేస్తే మీ ఓటుకు విలువ ఉంటుందో వారికే ఓటేయండి.. నన్ను ఓడించేందుకు ఇద్దరు పార్టీలు ఒక్కటైనయ్. కేసీఆర్ కూడా 5 రోజులు కరీంనగర్ కు వచ్చి నన్ను ఓడగొట్టడానికి కుట్ర చేస్తున్నరు. కేసీఆర్ ప్రెస్ మీట్ లో మాట్లాడితే జబర్దస్త్ కంటే ఫుల్ కామెడీగా ఉంటుందని జనం చేస్తున్నరు. అట్లాంటోడి మాటలు నమ్మితే మళ్లీ మోస పోతారు జాగ్రత్త అని తెలియజేశారు..



## శ్రీ గణపతి గుడి నిర్మాణానికి భూమి పూజ పనులు ప్రారంభం

బీరుపూర్, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండల్ తుంగూర్ గ్రామంలో పురాతన శ్రీ గణపతి దేవాలయం నిర్మాణం చేయాడానికి దన్నపునేని సంజిత్ రావు కళ్యాణి దంపతులు (ఎన్ఆర్ఐ) గుడి నిర్మాణం కోసం 12 లక్షలు రూపాయలు డోనేషన్ ఇవ్వడంతో బుధవారం రోజున భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి సారంగాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడు గుడిసే జితేందర్ యాదవ్, తుంగూర్ గుట్ట రాజ రాజేశ్వర స్వామి దేవాలయం చేర్మేన్ కోల్లూరి ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ పూడూరి రమేష్, మ్యాడ జనార్దన్, మాజి వార్డు సభ్యులు చుంచు రమేష్, బేత్తేపు రాజన్న, రామగిరి రాజేశం, అడేపు మల్లేష్, శీలం రమేష్, మామిడిపేల్లి రాజన్న, మ్యాడ సుధాకర్, మ్యాడ మల్లేష్, చుక్క శంకర్, చేప్పాల రాజాన్న, గంగదరి లక్ష్మణ్, మ్యాడ లక్ష్మణ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ నిబద్ధతతోపని చేస్తా

**అవకాశం ఇస్తే నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తా**
**వీర సైనికుల్లా పోరాడి బిజెపిని బొంద పెడదాం**
**అంభేద్కర్, మహాత్మాగాంధీ లాంటి వాళ్ళను తులనాడే బీజేపీ మనకు అవసరమా ?**
**కాంగ్రెస్ ని గెలిపించుకొని రాహుల్ ని ప్రధానిని చేసుకుందాం**
**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల**

ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో: పొన్నాల ప్రభాకర్ ఎంపీ గా ఉన్నప్పుడు కరీంనగర్ కు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి ఫలాలు తీసుకొచ్చారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు రూ పొందిస్తానని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహి డ, చిగురుమామిడి, సైదాపూర్ మండల కేంద్రాల్లో రాజేందర్ రావ్ రోడ్ షోలు నిర్వహించి కార్నర్ మీటిం గ్స్ లో ప్రసంగించారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో రాక్ష స ప్రభుత్వం పై వీర సైనికుల పోరాడి టిఆర్ఎస్ పార్టీని చిత్తు చేశారని, మే 13 న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ నియంతృత్వ పాలన కొనసాగిస్తున్న బిజెపి పై పోరాడి బిజెపి ప్రభుత్వాన్ని పాతలంలోకి తొక్కాలని పిలుపునిచ్చారు. తన తండ్రి జగపతి రావు గుండె గోపాలరావు పేట సర్పంచ్ గా, రెండుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, తమ గ్రామంలో తమ కుటుంబం వేణుగోపాల స్వామి ఆలయానికి స్థలం ఇచ్చి ఉచితంగా గుడి కట్టించిందని అయినప్పటికీ ఒకసారి కూడా ఆ మాట చెప్పి ఓట్లు అడగలేదని గుర్తు చేశారు. బిజెపి నేతలు రాముడు ఏదో తమ ఒక్కరికే సొంతమైనట్టు, దేవుడి పేరు చెప్పి ఓట్లు దండుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేవుణ్ణి అడ్డం పెట్టుకొని ఓట్ల రాజకీయం చేస్తున్న బిజెపిపై రాముడు పగ తీర్చుకుంటాడని, రామరాజ్య స్థాపన కోసం పని చేసే కాంగ్రెస్ కు దేవుడితో పాటు ప్రజల దీవెన కూడా తోడైందనే నమ్మకం వ్యక్తం చేశారు. తెలంగాణలో అధికారం కు వచ్చిన కాంగ్రెస్ మూడు నెలల్లోనే ఇచ్చిన హామీల్లో 5 హామీలను ఇప్పటికే ప్రజల్లోకి తీసుకెళ్లిందని, ఆగస్టు 15 లోపు రుణమాఫీని కూడా అందించి పరిపూర్ణం చేస్తుం దన్నారు. ఇంకోసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తాం అంటున్న బిజెపిని పదేళ్లపాటు ఏం పొడిచారని ప్రజలు నిలదీయాలన్నారు, అలాగే నిత్యవసర పెట్రోల్ గ్యాస్ ధరలను అధికంగా పెంచారని అన్నారు,దళిత రాష్ట్రపతిని అవమానించి మోదీ పైశాచికానందం పొందారని అంబేద్కర్, మహాత్మా గాంధీ లాంటి వాళ్లను తులనాడే బిజెపి మనకు అవసరమా పదేళ్ల పాటు ప్రజలను అరిగోస పెట్టిన బిజెపిని పాతాళానికి తొక్కేద్దామని అన్నారు.జిల్లాకి నా తండ్రి జగపతిరావు చేసినట్లుగానే నేను కూడా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి నిజాయితీ నిబద్ధతతో పని చేస్తానన్నారు కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించండని ఈసందర్భంగా ప్రజలను కోరారు.






# ఐదేళ్లలో బండి సంజయ్ ఒక్క గుడికైనా నిధులు తెచ్చావా







**బండి సంజయ్ గుడికి నిధులు తెచ్చాడా**
**మోడీ రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చాడా..**
**కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో కలిసి మార్నింగ్ వాక్**
**ప్రజల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోడీ హామీ ఏమైంది**
**స్విస్ బ్యాంకు నుంచి నల్లధనం తెచ్చి ప్రజలకు 15లక్షలు ఇస్తానంటిరి ఏమైంది**
**పదేళ్ళలో ఏం చేయలేదు కాబట్టే బీజేపీ మతరాజకీయాలు చేస్తుంది**
**బండి సంజయ్ చేసిన అభివృద్ధి చెప్పమంటే కేంద్ర పథకాలకు నిధులు తెచ్చా అంటారు**
**అబద్దాల కాంగ్రెస్ కు ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయం**
**ఆరు గ్యారెంటీలు లేవు...రైతు ఋణమాఫీ లేదు.**
**తులం బంగారం హామీ ఏమాయే**
**కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: దేశంలో బీజేపీ పార్టీ మతరాజకీయాలు చేస్తూ ప్రజల మనోభావాలతో ఆడుకుంటుందని పదేళ్ళలో చేసిన అభివృద్ధి చెప్పలేకనే బీజేపీ దేవుడి పేరు చెప్పి ఓట్ల రాజకీయం చేస్తుందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్తో కలిసి మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఐదేళ్లలో బండి సంజయ్ కరీంనగర్ కు ఐదు కొత్తల పని చేయలేదని...ఎప్పుడు మతరాజకీయాలు చేస్తూ దేవుడి పేరు చెప్పి ఓట్లు దండుకునే బండి సంజయ్ వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న గుడికి ఒక్క పైసా అయినా తెచ్చాడా అని ప్రశ్నించారు. బండి సంజయ్ కి చిత్తశుద్ధి ఉంటే ఒక్క గుడి ఎందుకు తేలేదు ఒక్క నవోదయ పాఠశాల స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఎందుకు తీసుకురాలేదని అన్నారు. బండి సంజయ్ అసమర్థత తో కరీంనగర్ కు రావాల్సిన ట్రిబుల్ ఐటీ బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందన్నారు. ఇక ప్రధాని నరేంద్రమోడీ పదేళ్ళలో ఏం ఎలగబెట్టలేదని...చేసిందేమీ లేదు కాబట్టి ప్రజలను గారడీ చేసేందుకు మోడీ మళ్లీ సిద్ధమయ్యారని...స్విస్ బ్యాంకు నుంచి నల్లధనం తెచ్చి ప్రజలకు 15 లక్షలు ఇస్తామంటిరి ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ప్రజల ఆదాయం రెట్టింపు చేస్తామంటిరి ఏమైందని అన్నారు. బీజేపీ ప్రజల ఆదాయం రెట్టింపు చేయలేదని ప్రజల నడ్డి విరిచే విధంగా పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి...ప్రజల ఖర్చులను పెంచిందని దుయ్యబట్టారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఒక్క సారి ఆలోచించి ఓటు వేయాలని 2014 నుంచి 2019 వరకు నేను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ, కొత్తపల్లి-మనోహరబాద్ కు రైల్వే లైన్ తెచ్చానని అన్నారు. టీటీడీ నుంచి 25 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 25 కోట్లు తీసుకువచ్చి కరీంనగర్ లో పదెకరాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. నిత్యం ప్రజల్లోనే ఉంటూ ..ప్రజలకు అండగా నిలుస్తున్నానని ఈసారి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు తనను ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతున్నావుతానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని...కరీంనగర్ ఎంపీ అభ్యర్థి గా డమ్మీ అభ్యర్థి ని నిలిపి కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారెంటీలలో ఒక్కటి కూడా అమలు చేయలేదని డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి ఇప్పటి వరకు చేయలేదని కాంగ్రెస్ మోసాన్ని ప్రజలు గమనించారని పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పబోతున్నరని పేర్కొన్నారు. ప్రజలకు మార్పు చూపిస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని...వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని నూట యాభై రోజులు అయినా అమలు కాలేదన్నారు..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవిందర్ సింగ్, కార్పొరేటర్లు తోట రాములు, అయిలేందర్ యాదవ్, నాయకులు కలర్ సత్తన్న, సత్తినేని శ్రీనివాస్, వొల్లాల శ్రీనివాస్ గౌడ్, బెజిగం మధు, చొక్కారపు చంద్రం, రవినాయక్, కెమసారం తిరుపతి, జీఎస్ ఆనంద్, గూడెల్లి రాజ్ కుమార్, అంజియాదవ్, దూలం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ బరిలో స్వతంత్ర ఎంపీ అభ్యర్థిగా బూడిద తిరుపతి

మంథని, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) వ్యాపారస్తులు, నేరస్తులు, ధనవంతులు రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారని పెద్దపల్లి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బూడిద తిరుపతి పేర్కొన్నారు. ఇటీవల బీజేపీ పార్టీకి రాజీనామా చేసి స్వతంత్ర ఎంపీ అభ్యర్థిగా బిజెపి పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు ప్రజలను ఉచిత పథకాల పేరుతో మోసం చేస్తున్నాయని విమర్శించారు. అమాయక ప్రజల ఓట్లు దండుకొని రాజ్యాధికారం చేపట్టి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో, రాష్ట్రంలో పెట్టుబడి దారుల వ్యాపారస్తుల చేతులలోకి రాజ్యాధికారం పోతే సామాన్య ప్రజానీకాన్ని పెట్టుబడిదారులు వ్యాపార వస్తువులుగా చూస్తారని అన్నారు. నిజమైన ప్రజాసేవ చేసే ప్రజాస్వామిక వాదులు జైల్లో ఉంటున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రజాధనం లూటీ చేయడమే ధ్యేయంగా పనిచేసే వ్యాపారస్తులు రాజకీయాల్లోకి వచ్చి రాజ్యాధికారాన్ని అడ్డం పెట్టుకొని వాళ్ల వ్యాపారాలు మరిన్ని విస్తరింప చేసుకుంటున్నారని అన్నారు. నిజమైన ప్రజాసేవ చేసే నాయకుని ఎన్నుకుంటేనే సమాజం బాగుపడుతుందని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ పార్టీలకు పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు తమ విలువైన ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. స్వతంత్ర అభ్యర్థి నైనా తనను ఆదరించి ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థులు, యువకులు ప్రజలందరికీ బూడిద తిరుపతి విజ్ఞప్తి చేశారు.



# రాజీనామా లేఖతో హరీష్ రావు డ్రామాలు

**రాజీనామా స్పీకర్ ఫార్మాట్లో ఉండాలి**
**ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేసి తీరుతాం నువ్వు మాజీ కాక తప్పదు**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటంటే మాటే**
**బీఆర్ఎస్ భవన్ కు తాళం వేసుకోవడానికి సిద్ధంగా ఉండు హరీష్ రావు**
**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



కథలాపూర్, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి): రాజీనామా లేఖతో హరీష్ రావు డ్రామాలు ఆడుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేసి తీరుతానని హామీ ఇస్తే దాని పై అది సాధ్యం కాదని హరీష్ రావు అనే మాటలు చూస్తే వారు రైతులకు రుణమాఫీ కాకుండా చేయాలని చూస్తున్నారన్నారు. హరీష్ రావు రైతు రుణమాఫీ పై సవాల్ చేస్తూ ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని అన్నారని. హరీష్ రావు తన రాజీనామా పత్రాన్ని స్పీకర్ ఫార్మాట్ లో సిద్ధం చేసుకోకుండా ఈ రోజు గన్ పార్క్ వద్ద నాటకానికి కు తిరదేశారని అన్నారు. హరీష్ రావు ఈరోజు ఒక లేఖ రాసుకొని ఒక డ్రామాకు చేస్తూ ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేయకుంటే రాజీనామాను ఆమోదించండి అని ఒక బూటకపు ప్రకటన చేస్తున్నారన్నారు. హరీష్ రావుకు సూటిగా చెప్తా ఉన్నాం ఆగస్టు 15 లోపు తెలంగాణ రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట జవదాటకుండా అమలు చేసే బాధ్యత మాది అన్నారు. నీకు దమ్ము ధైర్యం ఉంటే ఈరోజు రాజీనామా లేఖతో సరిపెట్టుకోకుండా స్పీకర్ కు ఇచ్చే ఫార్మేట్ లో నీ రాజీనామా పత్రాన్ని అందజేయాలని సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ప్రజల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టి రాజీనామా చేశానని గొప్పలు చెప్పుకుంటూ ఎక్కడికో వెళ్లి స్పీకర్ పంపడం కాదు ఒక ఫార్మేట్ రూపంలో రాజీనామా పత్రాన్ని అందజేయు అప్పుడు నువ్వు మాజీ కాక తప్పదు అన్నారు. ఆగస్టు 15 లోపు మేము చెప్పినట్టుగా రైతులకు రుణమాఫీ చేస్తాం నీ రాజీనామాను ఆమోదింప చేస్తాం, మీ బీఆర్ఎస్ భవన్ ను తాళాలు వేసుకునే రోజు వస్తాయని హెచ్చరించారు. అధికారం పోయాక కెసిఆర్ కు ప్రజలు గుర్తుకు వచ్చి బస్సుయాత్ర పేరుతో 100 ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా ఆయన తీరు ఉందన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజల బాగోగులు చూడలేని మీరు ఈరోజు ఎన్నికల రాగానే బస్సు యాత్ర పేరుతో మళ్లీ తెలంగాణ ప్రజలను మోసం చేయాలనుకుంటున్నారన్నారు. ప్రజలు మీకు అధికారం దూరం చేస్తే తప్ప మా మా ప్రజలు మీకు గుర్తుకు రాలేదా అన్నారు. అసలు రైతులకు రుణమాఫీ చేస్తామంటే మీకు ఎందుకు కడుపునొప్పి అన్నారు.. రుణమాఫీ చేస్తామంటే బడ్జెట్ లేదంటారు ఇలా చేశారు అంటారు అసలు మీకు రైతులంపై ఏ మాత్రం చిత్తశుద్ధి లేదు అన్నారు. మీలాగా అవినీతి అక్రమాలు చేస్తే డబ్బు ఉండదని కానీ మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కడుపు కట్టుకొని పనిచేస్తున్నారన్నారు.. మీలాగా అవినీతి అక్రమలకు, నాణ్యత లేని కట్టడాలకు డబ్బు వెచ్చించడం లేదనని ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నామన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమ్మక్క సారక్క జాతర సందర్భంగా రుణమాఫీ పై బ్యాంకర్లతో మాట్లాడారని గుర్తు చేశారు.మా ముఖ్యమంత్రి మాటంటే మాటేనని ఇప్పటికే ఇచ్చిన హామీలను నెరవేర్చుతో ముందుకు పోతున్నామన్నారు. హరీష్ రావు మీ సవాల్ వల్ల ప్రజల్లో చులకన అయిపోతున్నావు తప్ప ఇంకోటి కాదన్నారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేసి తీరుతాం నువ్వు చేసిన సవాల్ కు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేపాకు పొగ - దోమలకు సెగ

**వైద్యాధికారి సింధూజ**

కథలాపూర్, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి): వేపాకు పొగ – దోమలకు సెగ. దోమలు పుట్టకుండా.. కుట్టకుండా నిర్మూలిద్దాం.. మలేరియా వ్యాధి సోకకుండా కట్టడి చేద్దామంటూ వైద్య ఆరోగ్య సిబ్బంది మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్యాధికారిని సింధూజ వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలను అరికట్టవచ్చని ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాధి సోకకుండా తీసుకునే పరిశుభ్ర చర్యలే వ్యాధి కట్టడి నివారణ అని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు 2030 సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు కలిసి పని చేద్దామన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ సుగుణ, సిహెచ్ఎన్ లూసీ, హెల్త్ సూపర్ వైజర్ నాగభూషణం, ల్యాబ్ టెక్నీషియన్ చిన్న రాజం, ముక్తార్ ఏఎన్ఎమ్ లు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.





## పశుపక్షాదుల దాహార్తి తీర్చాలి

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ శ్రీకాంత్**

గోదావరిఖని, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) పశువులు,పక్షుల దాహార్తి తీర్చడానికి నగరంలో వివిధ చోట్ల నీటి తొట్లు ఏర్పాటు చేస్తున్నట్లు రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సి.హెచ్.శ్రీకాంత్ తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో శుక్రవారం పదకొండు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నీటి తొట్లను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సిబ్బంది సహకారంతో పశువులు ఎక్కువగా తిరుగాడే ప్రాంతాలను గుర్తించామని,గుర్తించిన అన్ని ప్రాంతాల్లో దశల వారీగా నీటి తొట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.నగర పాలక సంస్థ ట్యాంకర్ల ద్వారా ఈ నీటి తొట్లను నింపుతున్నప్పటికీ స్థానిక ప్రజలు కూడా భాగస్వాములై నిరంతరం నీరు ఉండేలా చూసుకుంటూ సహకారం అందించాలని శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ చిన్నారావు, డి ఇ ఇ జమీల్ , ఎ ఇ తేజస్విని పాల్గొన్నారు.

## పి హెచ్ డి పూర్తి చేసుకొని డాక్టరేట్ పొందిన రాజశేఖర్ కు ఘనసన్మానం



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి) : గతంలో జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో పనిచేసిన అధ్యాపకులు ప్రస్తుతం కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ ఎం రాజా శేఖర్ పి హెచ్ డి పూర్తి చేసుకుని డాక్టరేట్ పొందిన సందర్భంగా శుక్రవారం జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్,మహేందర్ ,ప్రిన్సిపాల్ కెవి సంతోష్ ,వైస్ ప్రిన్సిపాల్ రాజు,అధ్యాపక బృందంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో ఎంపీసీలో టాపర్ గా నిలిచిన పుప్పాల సాహితిని సన్మానించిన సేవ భారత సభ్యులు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి) : ఇటీవలే వెలువడిన ఇంటర్ పరీక్షల్లో రవీంద్ర బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్న మెట్ పల్లి మండలం వేంపేట గ్రామనికి చెందిన పుప్పాల సాహితి ఎంపీసీలో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి కాలేజీ టాపరుగా నిలిచినందుకు శుక్రవారం సేవా భారతి సంఘం ఆధ్వర్యంలో సాహితిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సేవా భారతి అధ్యక్షుడు గాజంగిరాజ మల్లయ్య మాట్లాడారు. సాహితీ ముున్ముందు పరీక్షల్లో మంచి మార్కులు సాధించి గ్రామానికి, కాలేజీకి, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐటి ముత్తయ్య రెడ్డి, గాజంగి రాజమల్లయ్య, గాజంగి రామకృష్ణ, రాజంగి జయకృష్ణ జోగా రఘురాం, రామస్వామి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల తరుపున ప్రశ్నించే గొంతుకగా పోరాడుతాం

**కాంగ్రెస్ పార్టీవి మోసపూరిత హామీలు**
**కొప్పుల గెలుపు కోసం**
**ప్రతి కార్యకర్త కృషి చేయాలి.**
**మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి**



గోదావరిఖని, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) ప్రజల తరుపున ప్రశ్నించే గొంతుకగా పోరాటాలు నిర్వహిస్తామని,ప్రతి ఒక్కరు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం కార్పొరేషన్ పరిధి లోని 41వ డివిజన్ లో కోరుకంటి చందర్ ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి, పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. దేవుళ్ల పై ప్రమాణాలు చేసి మాయమాటలు చెబుతూ అబద్ధాపు ప్రచారాలు చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయకపోతే ప్రజల తరపున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే రైతు బంధు... రైతు రుణమాఫీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. రైతులకు సాగునీరు అందక పోవడంతో ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటు చేసుకున్నాయని, మరో సారి బీఆర్ఎస్ పార్టీ కోసం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రకు ప్రజల్లో మంచి స్పందన వస్తోందని అన్నారు. మళ్ళీ కేసీఆర్ వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కనీస అవగాహన లేని అభ్యర్థుల వల్ల పెద్దపల్లి అభివృద్ధి కుంటు పడిపోతుందని తెలిపారు. స్థానిక నాయకుడు, సింగరేణి కార్మికుడిగా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ కు ఒక్క అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు విజ్ఞప్తి చేశారు.

# విశాల సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా కొమిరెడ్డి తిరుపతిరెడ్డి



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి విశాల సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా కొమిరెడ్డి తిరుపతి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శుక్రవారం విశాల సహకార సంఘ భవనంలో డి సి ఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నిక సమావేశంలో పదిమంది డైరెక్టర్లు హాజరు కాగా ఏకగ్రీవంగా 9 మంది డైరెక్టర్లు కొమిరెడ్డి తిరుపతిరెడ్డి కి మద్దతును తెలపడంతో నూతన అధ్యక్షుడిగా కొమిరెడ్డి తిరుపతి రెడ్డి ఎన్నికైనట్టు డి సి ఓ సత్యనారాయణ ప్రకటించారు .అనంతరం ఎన్నికైన నూతన అధ్యక్షుడు కొమిరెడ్డి తిరుపతిరెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా పలువురు అభినందించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడినర్సింగారావు నూతన అధ్యక్షుడు కొమిరెడ్డి తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానం చేశారు. నూతన అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ జువ్వాడి నర్సింగారావు,జువ్వాడికృష్ణారావు. కొమిరెడ్డి కరంల సహకారంతో అధ్యక్ష బాధ్యతలు చేపట్టానని వారి సహకారంతో పాలకమండలి అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ సత్యనారాయణ సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాముద్దీన్, ఉపాధ్యక్షులు సులుకంటి సంజీవరెడ్డి ,డైరెక్టర్స్ అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, గాజా రాజారెడ్డి, చర్లపల్లి హనుమాన్ గౌడ్, శ్రీనివాస్, రాములు, ప్రమీల, సరోజా, గోరువంతుల మారుతి తదితరులు పాల్గొన్నారు .

## వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి వాణి

మల్యాల, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) మల్యాల మండలం రామన్నపేట,తాటిపెల్లి గ్రామాల్లోని ఐకెపి సెంటర్,రాంపూర్ గ్రామంలోని పిఎసిఎస్ వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి బి.వాణి పరిశీలించారు. వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,సెంటర్ ఇంచార్జిలకు పలు సూచనలు చేశారు. మండల రైతువేదికలో ఫర్టిలైజర్ డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాబోయే వానకాలముకు అన్ని రకాలుగా సన్నదము కావాలని తెలిపారు.లైసెన్సులకు సంబంధించి కాల పరిమితి కాకముందే రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు.రైతులకు కొనుగోలు రసీదులను ఇవ్వాలని,ఎరువులకు సంబంధించి ఈ పాస్ ద్వారానే అమ్మకాలు జరపాలని తెలిపారు.పలు ఎరువుల షాపులను తనిఖీ చేసి ఈపాస్ మరియు నిలువలు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె చంద్ర దీపక్ మరియు ఐ కెపి సెంటర్ నిర్వాహకులు,ఫర్టిలైజర్ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.






## ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిభిరాలు సద్వినియోగం చేసుకోవాలి

**వేములవాడ డిఏస్పీ నాగేంద్ర చారి**

వేములవాడ, ఏప్రిల్ 26, (ప్రజాజ్యోతి): వేములవాడ, కొనరావుపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉచిత వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వేములవాడ డిఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు. ఈ వేసవి ఉచిత శిక్షణా శిబిరాలకు వేములవాడ సబ్ డివి జన్ పరిధిలోని ఆసక్తి కలిగిన 14 సంవత్సరాలు పైబడి న బాల, బాలికలు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్, కొనరావుపేట్ పోలీస్ స్టేషన్ లో ఏప్రిల్ 4వ తేదీ నుండి 29వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలి పారు. దరఖాస్తు చేసుకున్న బాల బాలికలకు ఆయా క్రీడలలో నిపుణులు అయిన వ్యాయమ కోచ్ ల చే మే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు వేములవాడ టౌన్, కొనరావుపేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ఉచితంగా క్రింది క్రీడలపై శిక్షణా ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణకు కావలసిన అన్ని రకాల సదుపాయాలు కలిగించడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, పెయింటింగ్, అబకాస్, కరేటే, యోగ, అర్చరీ, డ్యాన్స్, మార్షల్ ఆర్ట్స్, అథ్లెటిక్స్, పొట్టరి మేకింగ్ లో శిక్షణ శిభిరాలు ఉంటాయన్నారు. దరఖాస్తులు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్, కొనరావుపేట్ పోలీస్ స్టేషన్లలో తీసుకోబడునని పేర్కొన్నారు. ఇట్టి అవకాశాన్ని 14 సంవత్సరాలు పైబడిన బాల బాలికలు సద్వినియోగం చెలుకోగలరని డిఏస్పీ కోరారు.

## అభివృద్ధి చేసే వినోద్ కుమార్ ని గెలిపించాలి

**6 గ్యారంటీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ**
**బండి సంజయ్ కరీంనగర్ కు చేసింది ఏమీ లేదు**
**మాజీ ఎమ్మెల్యే రవి శంకర్**

మల్యాల, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అభ్యర్థి బోయినిపేల్లి వినోద్ కుమార్ మద్దతుగా గురువారం మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ఉపాధి హామి కూలీలతో పని చేసి,వడ్ల కోనుగోలు కేంద్రాలలో,గడపగడపకు బిఆర్ఎస్ పార్టీ కెసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బోయినపెల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారి మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మద్దుట్ల పిఎసిఎస్ చైర్మన్ మధు సుధన్ రావు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

కోరుట్ల టౌన్, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి): త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీం, కౌన్సిలర్లు ఎంబెరి నాగభూషణం, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, నాయకులు ఆడెపు మధు, మ్యాకల నర్సయ్య, షేర్ నర్సారెడ్డి, గుర్రాల ప్రవీణ్, కరుణాకర్, చిట్యాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

కథలాపూర్, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని వేములవాడ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సత్తయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో శక్తి కేంద్రం ఇంచార్జిలు, ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా సత్తయ్య పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కృషి చేయాలన్నారు. ప్రధాని మోదీ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సత్య నారాయణ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మండల్ కో-ఆర్డినేటర్ భీమారపు సంపత్, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రావు, వినోద్ రెడ్డి, బండ అంజయ్య, ఆనంద్ రెడ్డి, ధర్మపురి జలంధర్, యువ నాయకులు మారుతి, మహేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరిన మైలారపు లింబాద్రి, మైలారపు రాంబాబు



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి) : తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి, ఆయన కుమారుడు మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారం రాంబాబు శుక్రవారం నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ తాటిపత్రి జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వడి నర సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీజీవన్ రెడ్డి మైలారం లింబాద్రి కి రాంబాబుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మైలారపు లింబాద్రి రాంబాబులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేసి గెలిపిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువాడి కృష్ణారావు పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### తనిఖీలలో జప్తు చేసిన 19 లక్షల 78 వేల 130 రూపాయల్లో, 7 లక్షల 45 వేల 500 రూపాయలు విడుదల



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -26: పెద్దపల్లి జిల్లా పరిధిలో తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన 19 లక్షల 78 వేల 130 రూపాయల్లో, 7 లక్షల 45 వేల 500 రూపాయలు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 19 లక్షల 78 వేల 130 రూపాయల నగదు జప్తు చేసి, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటి,7 లక్షల 45 వేల 500 రూపాయల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించనందున 12 లక్షల 32 వేల 630 రూపాయల నగదు విడుదల చేయలేదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నా మని, సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు పదిహేడు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటివరకు 86 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**
**మోట్లపల్లి, శ్రీరాంపూర్, కొలనూరు లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్**





కాల్వశ్రీరాంపూర్, ఓదెల, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ - 26: ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకుని రావాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సూచించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి, శ్రీరాంపూర్, ఓదెల మండ లంలోని కొలనూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై వ్యవసాయ విస్తరణ అధికారులతో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, రైతులు దానికి అనుగుణంగా 17 శాతం తేమ లోపల, చెత్త, తాళ్ళు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, ధాన్యాన్ని శుభ్రపర్చుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్ లను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపిపార్టీలకు కరీంనగర్ లో ఓటేసే పరిస్థితి లేదు

**పార్లమెంటు ఎన్నికల్లో వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి**
**మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్**





ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయిని పల్లి వినోద్ కుమార్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కరీంనగర్ ఎమ్మెల్యే మాజీమంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గంలో తనను 20 సంవత్సరాలుగా ఆదరిస్తున్నారని ఒకసారి కౌన్సిలర్ గా ఒకసారి కార్పొరేటర్ గా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని.. ప్రతి ఎన్నికలోను నాయకులు కార్యకర్తలు తనకు అండగా నిలిచారని.గుర్తు చేశారు... పార్లమెంటులో ప్రశ్నించే గొంతు ఉండాలని...ఈ పార్లమెంటు ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మకమైనవని అని అన్నారు...వినోద్ కుమార్ గారిని భారీ మెజారిటీతో గెలిపిస్తే ఎమ్మెల్యేగా తాను ఎంపీగా వినోద్ కుమార్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి నిధులు తీసుకొచ్చి కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు . ఎమ్మెల్యే,ఎంపీ ఒకే పార్టీ వారైతే అభివృద్ధి నిరంతరం కొనసాగుతుందని అన్నారు.. కరీంనగర్ లో కాంగ్రెస్, బీజేపీ పార్టీల కు ఓటేసే పరిస్థితి లేదని అన్నారు.. ప్రతి కార్యకర్త గ్రామాల్లో గడపగడపకు వెళ్లి 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలన గురించి వివరించాలని అన్నారు.. బిజెపి పార్టీ దేవుని పేరు చెప్పి ఓట్లు దండుకునుడు తప్ప.. నియోజకవర్గంలో పావు కిలోమీటర్ కూడా రోడ్డు వేయలేదని ఎద్దేవా చేశారు.. నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చూశామని.. ఆచరణ సాధ్యం గాని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని అన్నారు.. గ్రామాల్లో రైతులు టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జివి రామ కృష్ణారావు ఎంపీపీలు తిప్పర్తి లక్ష్మయ్య పిల్లి శ్రీలత-మహేష్ ' తోట తిరుపతి కరీంనగర్, కొత్తపల్లి మండల అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి కాసారపు శ్రీనివాస్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డి మధు కో ఆప్షన్ సభ్యులు సాబీర్ పాషా, వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్ సుంకిశాల సంపత్ రావుతదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌళిక సదుపాయాల కల్పించాలి

**పెద్దపల్లి పార్లమెంటు సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా**
**పెద్దపల్లి పట్టణం, రాఘవపూర్ లో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ -26: పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల సౌలభ్యం నిమిత్తం అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న పెద్దపల్లి పట్టణం, రాఘవపూర్ లోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ శారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కల్పిస్తున్న సదుపాయాలను సాధారణ ఎన్నికల పరిశీలకులు పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల కోసం ఎన్నికల కమీషన్ నిర్దేశించిన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ర్యాంప్ , వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వేసవిలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్ల క్యూ లైన్ వద్ద కూడా టెంట్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని, ఓటర్ క్యూ లైన్లలో కూడా త్రాగునీరు అందుబాటులో ఉండాలని, పోలింగ్ కేంద్రంలో టాయిలెట్, కరెంట్, త్రాగునీరు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఓడేడ్ ఇసుక క్వారీ యాజమాన్యం నిర్వాకం

**లారీ డ్రైవర్ల వద్ద లోడింగ్ పేరుతో ట్రిప్పుకు రూ.1200 నిర్బంధ వసూల్..**



ముత్తారం ఏప్రిల్ ,26 (ప్రజా జ్యోతి) ఓడేడ్ ఇసుక క్వారీ యజమానులు లారీ డ్రైవర్ల వద్ద నుంచి ఒక్కో ట్రిప్పుకు లోడింగ్ పేరుతో, 1200 రూపాయలు నిర్బంధంగా వసూలు చేస్తున్నారని లారీ డ్రైవర్ లు ఆరోపిస్తున్నారు. లారీ ముందు సీరియల్ లో పెట్టడానికి కూడా రూ.300, పార్కింగ్ చేస్తే 300 అదనంగా లారీల ఓనర్ల వద్ద వసూలు చేస్తున్నారని అంటున్నారు. ఇదేమని అడిగితే తొందరగా లోడ్ చేయకపోవడం, సీరియల్ తప్పించడం నీ ఇష్టమైన కాలు చెప్పుకో అనడం లాంటి దబాయింపు చేష్టలు చేస్తున్నారని లారీ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిడి ప్రకారం లారీ లోడ్ చేసి వే బిల్లు ఇచ్చి పంపించాల్సిన చోట టీఎస్ఎండిసి ఎస్ఆర్వోలు అక్కడే ఉండి గమ్మున కూర్చొని ఉండడం ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు క్వారీ సిబ్బంది యజమానుల ప్రోద్బలంతో అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నారనే ఆరోపణలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. గతంలో అదనపు బకెట్ వేసి రూ. 2000 నుంచి రూ. 3000 వసూలు చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. నూతన ఇసుక పాలసీ విధానం ప్రకారం అదనపు బకెట్ రద్దయిపోయింది. అదనపు ఆదాయం కోసం ఎత్తులు వేసిన వారే యజమానులు లారీ డ్రైవర్ల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. విధి లేని పరిస్థితిలో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉండడంతో లారీ డ్రైవర్లు చేసేది లేక అడిగినంత సమర్పించుకుని వెళ్ళిపోతున్నారు. సంబంధిత అధికారులకు విషయం తెలిసిన మిన్నకుండి పోవడంలోని అంతరార్థం ఏమిటో అని పలువురు చర్చించుకుంటున్నారు. అలాగే మానేరులోంచి తీసిన మామూలు ఇసుకకు ఒకరేటు సన్నని ఇసుకకు అదనంగా 11వేలు వసూలు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు క్వారీల వద్ద జరుగుతున్న అక్రమ దందాకు అడ్డుకట్ట వేయడానికి, నూతన ఇసుక పాలసీని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి క్షేత్రస్థాయిలో అధికారులు సందర్శించి వీరి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### అరుణోదయ డిగ్రీ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

కోరుట్ల ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి: శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ప్రాంగణ నియామకాలు చేపడుతున్నట్లు కళాశాల కరస్పాండెంట్ పోతన ప్రవీణ్ తెలిపారు. ఈనెల 28 ఆదివారం రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ నియామకాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నియామకల్లో ఫ్లిప్కార్ట్ , డెలివరీ, టైమ్స్ ప్రో , యాక్సిస్ బ్యాంక్ ,ఎస్ బ్యాంక్, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్ కంపెనీలలో ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూల నిర్వహణ జరుగుతుందని వివరించారు. కావున నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ ఉద్యోగాల కొరకు డిగ్రీ పూర్తి చేసుకున్న 28 సంవత్సరాల లోపు వయస్సు గల యువతి యువకులు అర్హులని ప్రిన్సిపాల్ నవీన్ తెలిపారు. ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ కి సంబంధించిన సర్టిఫికెట్లు మరియు ఆధార్ కార్డు మరియు బయోడేటా ఫామ్ తో ఇంటర్వ్యూకి హాజరుకావాలని కోరారు.

### రాజన్నను దర్శించుకున్న ఐటీయస్ సంతపురి ప్రసాద్

వేములవాడ, ఎప్రిల్ 26, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామిని శుక్రవారం డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ సాతాపూరి ప్రసాద్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దర్శనం అనంతరం అర్చకులు ఆశీర్వచనం గావించి, స్వామి వారి ప్రసాదం అందజేశారు.



# వాహనాలకు సైరన్ లు అమర్చితే చర్యలు తప్పవు

**త్రిబుల్ రైడింగ్ , మైనర్ డ్రైవింగ్, డబుల్ సైలెన్సర్ల పై స్పెషల్ డ్రైవ్ , పట్టుబడితే చర్యలు తప్పవు.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లాలో మైనర్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్,నిబంధనలకు విరుద్ధంగా పోలీస్ సైరన్ లు,అధిక శబ్దాలు వచ్చేలా వాహనాలకు సైలెన్సర్లు బిగించే వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల రోజుల పరిధిలో జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు సైరన్లు బిగించిన 05 వాహనలపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయడం జరిగిందని, త్రిబుల్ రైడింగ్ చేసే వారిపై 159 మందికి జరిమానా విధించి కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై 23 కేసులు నమోదు, వాహనాలకు డబుల్ సైలెన్సర్లు బిగించి శబ్ద కాలుశ్యానికి కారణం అవుతున్న 27 వాహనాలను సీజ్ చేసి జరిమాన విధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇచ్చి వారిని ప్రోత్సహించడం వల్ల వారు తెలిసి తెలియని డ్రైవింగ్ వల్ల ప్రమాధాలకి కారణం అవుతున్నారని ,దీనిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి పట్టుబడిన వారి తల్లిదండ్రులు,వాహనాల యజమానుల పై కేసులు నమోదు చేయడం జరుగుతుదని హెచ్చరించారు.



జిల్లాలో నిబంధనలు విరుద్ధంగా వాహనాలకు సైరన్లు బిగిస్తే వాహనాలు సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,గడిచిన నెల రోజుల వ్యవధిలో జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా పోలీస్ సైరన్లు బిగించిన 05 వాహనాలపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు.జిల్లాలో సైలెన్సర్ లను తీసివేసి శబ్ద కాలుష్యం చేసే వాహనాలపై ,అధిక వేగంతో త్రిబుల్ రైడింగ్ చేస్తూ ఇతరులను ఇబ్బందులకు గురి చేస్తున్న వాహనాలను సీజ్ చేయడంతో పాటుగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.

# ఉపాధి హామీ కూలీలకు అండగా కాంగ్రెస్

**ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందే కాంగ్రెస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి కోడలు తాటిపర్తి శేరిష్మారెడ్డి**

రాయికల్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు వంద రోజుల ఉపాధి కల్పించడానికి నాటి యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి కూలీలకు ఆర్థిక భరోసా కల్పించిందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి కోడలు తాటిపర్తి శేరిష్మారెడ్డి అన్నారు.శుక్రవారం రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో ఉపాధిహామీ పథకం కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా శేరిష్మా రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 లకే సిలిండర్ ను ఇవ్వడం జరుగుతుందన్నారు.,ఉపాధి హామీ కూలీలకు దినసరి వేతనం 300 రూపాయలకు పెంచండం జరిగిందని, ఉపాధి



హామీ సిబ్బంది ఇచ్చిన కొత్తల ప్రకారం పనిచేసి కనీస వేతనం రూ.300 పొందాలన్నారు. పెన్షన్ రాని మహిళలకు నెలకు 2500 అందించనుందని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉపాధి హామీ కూలీలకు కనీస దినసరి వేతనం 400 రూపాయలకు పెంచడం జరుగుతుందన్నారు.బీడీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ ఆఫీస్ నిజామాబాద్ లో ఉండడం వల్ల బీడీ కార్మికులు చాలా దూరం వెళ్లవలసి వస్తుందని, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ని ఎంపీగా గెలిపిస్తే ప్రావిడెంట్ ఫండ్ ఆఫీసు,ఈఎస్ఐ హాస్పిటల్ ను జగిత్యాల కు తీసుకురావడం జరుగుతుందని హామీ ఇచ్చారు. కేంద్రంలో బిజెపి, కూడా రాష్ట్రంలో కేసీఆర్ పాలించి ప్రజలకు చేసిందేమీ లేదని, కార్పొరేట్ సంస్థలను పెంచి పోషించారని ఆమె విమర్శించారు.కేసీఆర్ తమ కుటుంబానికి ఆస్తులు సంపాదించి పెట్టారని, కానీ పేద ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని మండిపడ్డారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ కష్టసుఖాల్లో పాలు పంచుకొని ప్రజా నాయకుడికి పట్టం కట్టాలని కోరారు. బడుగు బలహీన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న జీవన్ రెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి హరిత రెడ్డి,డాక్టర్ గురువారెడ్డి,డాక్టర్ మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీంద రావు, గుర్రం మహేందర్ గౌడ్,మాజీ జడ్పీటిసి గోపి మాధవి,గోపి రాజరెడ్డి,దిండిగాల రామస్వామి గౌడ్, కొయ్యడి మహిపాల్ రెడ్డి, ప్రసాద్, దుంపల స్వామిరెడ్డి,సోమ వెంకటేష్, బొలిశెట్టి గంగారాం,మల్లిక్ అహ్మద్,దుంపల నర్సారెడ్డి,ముక్కెర నరేష్, మాద నారాయణ,నీలి ఆనందం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# దేశాలు వేరైనా మనసులు కలిసాయి

**అమ్మాయి శ్రీలంక అబ్బాయి తెలంగాణ ఎల్లలు దాటిన ప్రేమ పెళ్లితో ఒక్కటైయ్యారు**

రాయికల్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) వీరిది ఆరేళ్ల ప్రేమ... దేశాలు వేరైనా ఇద్దరి మనుసులు కలిసాయి. ఒక్కటే కంపెనీలో పని చేస్తూ ప్రేమ పెళ్లితో ఒక్కటైన సంఘటన రాయికల్ మండలం భూపతిపూర్లో శుక్రవారం జరిగింది. శ్రీలంక దేశానికి చెందిన మరియ క్రిష్టియన్ ఉపాధి నిమిత్తం జోర్డాన్ వెళ్లి ఓ కంపెనీలో పనికి కుదిరింది. తెలంగాణ రాష్ట్రంలోని మెట్పెల్లి మండలం మూడు బొమ్మల మేడిపెల్లికి చెందిన జోగిడే ఆశోక్ ఇదే కంపెనీలో పని చేసేవాడు. మూడేళ్ల పాటు ఒకే కంపెనీలో పనిచేయడంతో వీరిద్దరి మధ్య ప్రేమ



చిగురించింది. మూడేళ్ల అనంతరం ఆమె దుబాయికి వెళ్లి మరో కంపెనీలో పనికి కుదిరి అక్కడికి ఆశోక్ను రప్పించింది. ఇక్కడ మరో మూడేళ్లు గడిచాయి. ఇరువైపుల కుటుంబసభ్యులకు తమ ప్రేమ విషయం చెప్పారు. కుటుంబసభ్యుల అంగీకారంతో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకొని ఇటీవల ఆశోక్ తన ప్రేమికురాలు మరియతో స్వగ్రామానికి చేరుకున్నారు. అయితే ఆశోక్కు తల్లిదండ్రులు లేకపోవడంతో రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన తన సోదరి శేగంటి పూజిత, శేఖర్ ఇంటికి వచ్చి ఉంటూ శుక్రవారం పెండ్లి ముహూర్థం పెట్టుకొని ఇదే మండలం భూపతిపూర్ శ్రీలక్ష్మినర్సింహస్వామి టెంపుల్లో కుటుంబసభ్యులు, బంధువులు అంగరంగ వైభవంగా హిందు సంప్రదాయ రీతిలో వీరిద్దరి వివాహం జరిపించారు. దంపతులద్దరిని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆశీర్వదించారు.

# జూనియర్ సుధా చంద్రన్ ను సన్మానించిన పాఠశాలయాజమాన్యం

రాయికల్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) అంగవైకల్యం దేనికి అడ్డు రాదని,ఆత్మవిశ్వాసంతో ఏదైనా సాధించవచ్చని నిరూపించిన రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన బొమ్మ కంటి అంజన శ్రీని ప్రగతి పాఠశాల యాజమాన్యం శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఆశాంకుర కల్చరల్ డే వేడుకల్లో పాల్గొని, భరతనాట్యం ప్రదర్శించిన అంజన శ్రీని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలె శేఖర్ మాట్లాడుతూ, ఒకే సంవత్సరంలో 50 ప్రదర్శనలు ఇవ్వడంతో పాటు,గచ్చిబౌలిలో జరిగిన కార్యక్రమంలో వరల్డ్ గిన్నిస్ బుక్ లో పేరు నమోదు చేసుకోవడం గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంజన శ్రీ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఐఎన్ సీ అంటే.. ఇటలీ నేషనల్ కాంగ్రెస్



**బ్రిటీషోడు స్థాపించిన పార్టీ కాంగ్రెస్**
**బీజేపీ అంటే భారతీయ ఆత్మ**
**బీజేపీ వ్యవస్థాపకులు వాజ్ పేయి, అద్వాన**
**కేసీఆర్ తెలంగాణ ఆత్మ కాదు, రాష్ట్రానికి పట్టిన శని**
**దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం**
**పాటుపడుతున్నది మోదీ ప్రభుత్వమే**
**అంబేద్కర్ ను అవమానించిన**
**కాంగ్రెస్, బీఆర్ఎస్ లను బుద్ది చెప్పండ**

మానకొండూర్, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) బిజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఐఎన్ సీ అంటే 'ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు. అసలు కాంగ్రెస్ పార్టీ ఇండియాది కాదని, బ్రిటోషోడు స్థాపించారని చెప్పారు. అలన్ ఆక్టేవియన్ హ్యూమ్ అనే బ్రిటీష్ సివిల్ సర్వంట్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన విషయాన్ని గుర్తు చేశారు. ''బ్రిటీష్ పార్టీని ఇటలీ నేత ఏలుతున్నరని విమర్శించారు. పేరులోనే భారతీయతను సంతరించుకున్న పార్టీ బీజేపీ. ఈ దేశ ముద్దు బిడ్డలు వాజ్ పేయి, అద్వానీ స్థాపించిన పార్టీ బీజేపీ. మరి కాంగ్రెస్ లో భారతీయత ఎక్కడుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ను ఏలుతున్న గాంధీ కుటుంబం డూపని, మహాత్మాగాంధీ అసలు సిసలైన గాంధీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పొరపాటున అధికారంలోకి వస్తే పేదలు సహా ఎవరు చనిపోయినా వారి ఆస్తిలో 55 శాతం కాంగ్రెస్ గుంజుకోవాలని కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ విదేశాంగ విభాగం ఇంఛార్జీ శ్యాం పిట్రోడా స్పష్టం చేశారని గుర్తు చేశారు. మోదీ హయాంలోనే దేశానికి, ధర్మానికి రక్ష అని చెప్పిన బండి సంజయ్.. ఈ దేశంలో శాంతిభద్రతలు కొనసాగుతున్నాయంటే దేశం సురక్షితంగా ఉందంటే అది మోదీ చలువేనని ఏ జవాన్ ను అడిగినా చెబుతారని పేర్కొన్నారు. శుక్రవారం బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మానుకొండూరులో నిర్వహించిన దళిత సమ్మేళనం కు బండి సంజయ్ తోపాటు ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ అధ్యక్షులు కొప్పు భాష, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, రాష్ట్ర నాయకులు సురేష్, శ్రీనివాస్, సొల్లు అజయ్ వర్మ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ మాట్లాడారు. 57 ఏళ్లు దేశాన్ని పాలించిన పార్టీ ఏనాడూ దళితుల అభ్యున్నతికి పనిచేయలేదు. అంబేద్కర్ ను అడుగడుగున అవమానించిన పార్టీ కాంగ్రెస్. పార్లమెంట్ లో దళితుల హక్కులపై మాట్లాడుతున్న అంబేద్కర్ ను అడ్డుకున్న వ్యక్తి జవహార్ లాల్ నెహ్రూ. రాజీనామా చేసి బయటకు వచ్చి పోటీ చేస్తే అనేక కుట్రలు చేసి అంబేద్కర్ ను ఓడించి దారుణంగా అవమానించిన పార్టీ కాంగ్రెస్. అంబేద్కర్ మరణిస్తే ఆయన పార్థివదేహాన్ని ఢిల్లీలో ఉంచకుండా ముంబయి తరలించి అవమానించిన పార్టీ కాంగ్రెస్. ఎన్నికలప్పుడే తప్ప ఏనాడూ దళితులను పట్టించుకోని మోసపూరిత పార్టీ కాంగ్రెస్. తెలంగాణ వస్తే దళితుడిని సీఎం చేస్తానని హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కేసీఆర్ దళితులను మోసం చేశారు. మాట ఇస్తే తల నరుక్కుంటానే తప్ప మాట తప్పనన్న కేసీఆర్ ఎన్నడైనా మాట మీద నిలబడ్డారా? దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని ఓట్లు దండుకుని చివరకు అభివృద్ధి పేరుతో దళితుల భూమినే గుంజుకున్న చోర్ కేసీఆర్. అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు కూడా హాజరుకాని అహంకారి కేసీఆర్. ఆనాడు కనీసం దళిత సంఘాలు కేసీఆర్ ను నిలదీయకపోవడం బాధాకరం. అంబేద్కర్ రాజ్యాంగాన్ని తూ.చ తప్పకుండా అమలు చేసే పార్టీ బీజేపీ. రాజ్యాంగాన్ని మారుస్తామని ఏ ఫాల్తుగాడు అన్నా సహించేది లేదు.. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న మహానేత మోదీ. ప్రధాని పదవి అంబేద్కర్ భిక్షేనని నిండు పార్లమెంట్ లో చాటి చెప్పిన నేత మోదీ. పూచీకత్తు లేకుండా బ్యాంకుల ద్వారా రూ.5 కోట్ల రునాలిస్తూ... ప్రతి ఏటా 1.25 లక్షల మందిని పారిశ్రామిక వేత్తలుగా మారుస్తున్న ప్రభుత్వం బీజేపీదే. కాంగ్రెస్ హయాంలో 50 మందికి మించి విదేశీ విద్యను అభ్యసించే అవకాశం లేకపోతే.. ఆ సంఖ్యను వందల్లో పెంచిన నాయకుడు మోదీ. విద్యార్థుల స్కాలర్ షిప్పుల కోసం రూ.50 వేల కోట్లను కేటాయించిన సర్కార్ మోదీదే. ఆ స్కాలర్ షిప్పుల సొమ్ములో 40 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరినా కేసీఆర్ పట్టించుకోలే. నేరుగా తనకే దళితుల సొమ్ము ఇవ్వాలని కండిషన్ పెట్టి దళితులను చదువుకు దూరం చేసిన దుర్మార్గుడు కేసీఆర్. అందుకే కేసీఆర్ కు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారు. ఇందిర అభయ హస్తం పేరుతో ఎన్నికల మేనిఫెస్టోలో ఒక్కో ఎస్సీ కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సాయం చేస్తాం.. ఇందిరమ్మ పథకం పేరుతో ఇంటి జాగా, రూ.6 లక్షల సాయం చేస్తాం' అని హామీ ఇచ్చి మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. బీజేపీ ఏనాడూ హామీ ఇవ్వకపోయినా దళితుడు రామ్ నాథ్ కోవింద్ ను, గిరిజన ఆదివాసీ పేద మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 27 మంది బీసీలను కేంద్ర మంత్రులుగా చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదే. అంతకుముందు 57 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ఏనాడైనా దళితులను రాష్ట్రపతి చేసిందా? పెద్ద ఎత్తున దళితులకు కేబినెట్ లో చోటు కల్పించిందా? సమాధానం చెప్పాలే. బీజేపీ మూలాలన్నీ భారత్ లోనే ఉన్నయ్. వాజ్ పేయి, అద్వానీ బీజేపీని స్థాపించారు. మరి బ్రిటీష్ జనతా పార్టీ ఎట్లయితది? అసలు కాంగ్రెస్ వ్యవస్థాపకుడు ఎవరు? ఏవో హ్యూమ్ అనే వ్యక్తి. బ్రిటీషోడు స్థాపించిన పార్టీకి నాయకత్వం వహిస్తున్న గాంధీ కుటుంబం డూప్. మహాత్మాగాంధీ మనకు అసలు సిసలైన గాంధీ. ఇప్పుడున్న గాంధీ కుటుంబం మూలాలు ఇటలీ దేశానివి. ఐఎన్ సీ అంటే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదు,ఇటలీ నేషనల్ కాంగ్రెస్. ఎందుకంటే సోనియా పుట్టి పెరిగింది ఇటలీలోనే. కాంగ్రెస్ మూలాలు అక్కడివే. ఇగ కేసీఆర్ అంటడు తెలంగాణ అంటేనే కేసీఆరట. తెలంగాణ కోసమే పుట్టిండట. ఆయన గుండెనిండా తెలంగాణ ప్రజలే ఉన్నరట సిగ్గుండాలే.. అధికారంలో ఉన్నన్నాళ్లు తెలంగాణ ప్రజలను రాచి రంపాన పెట్టినవ్. ఉద్యోగాలడిగితే నిరుద్యోగులపై లాఠీ ఛార్జీ చేయించి జైల్లో పెట్టించినవ్. పేపర్ లీకేజీతో 30 లక్షల మంది నిరుద్యోగులను రోడ్డున పడేసినవ్. రైతులు వడ్ల కల్లాలపై గుండె పగిలి చస్తుంటే కనికరించని కఠినాత్ముడివి. వానలతో పంట నష్టపోతే పైసా చేయని దుర్మార్గుడివి. మద్యాన్ని ఏరులై పారించి మహిళల పుస్తెల తాడు తెంచిన నీచుడివి నువ్వు తెలంగాణ ఆత్మవా? తెలంగాణకు పట్టిన శని అని విమర్శించారు. అందుకే కర్రు కాల్చి వాత పెట్టినా నీకు సిగ్గు రాలేదు. కాళోజీ చెప్పినట్లుగా పరాయోడు మోసం చేస్తే పొలిమేరదాకా తరిమికొట్టమన్నడు.. సొంతోడు మోసం చేస్తే పాతపెట్టమన్నడు కదా. తెలంగాణను దోచుకున్న ఆంధ్రా పాలకులను తరిమికొట్టి పొలిమేర దాటించినం. ఇగ బీఆర్ఎస్ ను పాతరేసే టైమొచ్చింది. జూన్ నెల 4న ఆ పార్టీని గొయ్యి తీసి వెయ్యి అడుగుల లోతున పాతరేసేందుకు 4 కోట్ల తెలంగాణ ప్రజలు సిద్ధమైనరు. దయచేసి కరీంనగర్ నుండి పోటీ చేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నడైనా మీ వద్దకు వచ్చారా? మీ కోసం ఎన్నడైనా పోరాడారా? నేను ప్రజల కోసం చేసిన పోరాటాలేమిటో... వాళ్లు చేసిన పోరాటాలేమిటో బేరీజు వేయండి. ఎవరికి ఓటేస్తే మీ ఓటుకు విలువ ఉంటుందో వారికే ఓటేయండి. నన్ను ఓడించేందుకు ఇద్దరు పార్టీలు ఒక్కటైనయ్. కేసీఆర్ కూడా 5 రోజులు కరీంనగర్ కు వచ్చి నన్ను ఓడగొట్టడానికి కుట్ర చేస్తున్నరు. కేసీఆర్ ప్రెస్ మీట్ లో మాట్లాడితే జబర్దస్ట్ కంటే ఫుల్ కామెడీగా ఉంటుందని జనం చేస్తున్నరు. అట్లాంటోడి మాటలు నమ్మితే మళ్లీ మోసపోతారు జాగ్రత్త.

### అంబేద్కర్ సిద్ధాంతాలను ఇతర పార్టీలేవి అమలు చేయడం లేదు: ఎస్. కుమార్

అంబేద్కర్ సిద్ధాంతాలను బీజేపీ మినహా ఇతర పార్టీలేవీ అమలు చేయడం లేదు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీలన్నీ దళితులను ఓటు బ్యాంకుగానే చూశాయి. ఇది గమనించిన అంబేద్కర్ కాంగ్రెస్ ను విబేధించి జన సంఘ్ తో కలిసి పార్లమెంట్ లో దళిత హక్కుల అమలు కోసం నిరంతరం క్రుషి చేశాయి. అంబేద్కర్ జనసంఘ్, జనతా పార్టీతో కలిసి పనిచేశారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అట్టడుగునున్న పేదలకు ప్రభుత్వ ఫలాలు అందించాలనే లక్ష్యంతో అంత్యోదయ సిద్ధాంతాన్ని రూపొందించారు. ఆ సిద్దాంతాన్ని తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న నాయకుడు బండి సంజయ్. నిరంతరం ఎస్సీ, ఎస్టీ, బీసీసహా అట్టడుగువర్గాల అభ్యున్నతి కోసం తపించే నేత బండి సంజయ్. కిందిస్థాయి నుండి ఉన్నతస్థాయికి ఎదిగిన బండి సంజయ్ అట్టడుగువర్గాలకు అండగా కొనసాగుతూనే ఉన్నారు. దళితులను ఇసుక లారీలపై తొక్కించి చంపాలని చూస్తే ఎదురించి పోరాడిన నాయకుడు బండి సంజయ్. మోదీ హయాంలో ఎస్సీలకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతున్నయ్. ఎస్సీ రిజర్వేషన్లను తగ్గించే ప్రసక్తే లేదు.. మళ్లీ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసి తీరుతాం.. కమలం పువ్వుపై ఓటేసి మోదీని బలపర్చండి. బండి సంజయ్ ను భారీ మెజారిటీతో గెలిపించండని ఆయన కోరారు.

---

## సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత హరీష్ రావు కి లేదు



జమ్మికుంట, ఏప్రిల్ 26( ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రం లో అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 2లక్షల రుణమాఫీ హామీ పై మాట్లాడే అర్హత మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుకి లేదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా గడ్డి శ్రీనివాస్ మా ట్లాడుతూ గడిచిన పది సంవత్సరాలలో బీఆర్ఎస్ అధికారం లో ఉన్నపటికీ ఎందుకు లక్ష రూపాయల రుణమాఫీ ఎందుకు చేయలేక పోయారో ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు.. తెలంగాణ రైతులకు బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన లక్ష రుణమాఫీ చేయకుండా విడతల వారీగా రుణమాఫీ చేస్తామని కాలయాపన చేసి అధిక వడ్డీ భారాన్ని రైతుల మీద వేసి రైతులు ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైనరని గుర్తు చేశారు. కేవలం లక్ష లోపే విడుతల వారీగా రుణమాఫీ చేసి సంవత్సరాలు గడిపరని అలాంటి మీరు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత మీకు గాని మీ పార్టీకి లేదని విమర్శించారు. గతంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దక్కిందని అన్నారు..మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రేవంత్ రెడ్డి పాలనలో రుణమాఫీ ఒకే సారి అవుతుందని అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, రైతులకు అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు..కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకి కట్టుబడి ఉంటుందని శ్రీనివాస్ అన్నారు.

---

## ప్రగతిలో ఘనంగా ఆశాంకుర కల్చరల్ డే వేడుకలు

రాయికల్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) రాయికల్ పట్టణ కేంద్రంలోని ఆర్.ఆర్ కన్వెన్షన్ హాల్లో ప్రగతి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఆశాంకుర -2024 కల్చరల్ డే వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. 2023- 24 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటో బహుకరించారు. అనంతరం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా ఏర్పాటు చేసి,మెడల్ తో పాటు సర్టిఫికెట్ అందజేశారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పప్పెట్ డాన్స్, స్త్రీలపై జరుగుతున్న అకృత్యాలను ఎలా ఎదుర్కోవాలో తెలిపే




నృత్యం, కాంచన నృత్యం, తండ్రి కూతుర్ల ప్రేమను తెలిపే పాటలు,జానపద నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలె శేఖర్ మాట్లాడుతూ, తల్లిదండ్రులకు పాఠశాల పై ఉన్న నమ్మకమే ఆశాంకుర అని, విద్యార్థులలో దాగి ఉన్న నృత్య కళలను వెలికి తీయడం కోసమే ఆశాంకుర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని శాలువా,మెమొంటోతో యాజమాన్యం సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలె జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

## కాంగ్రెస్ పార్టీ తోనే మార్పు సాధ్యం

కొడిమ్యాల,ఏప్రిల్ 26,(ప్రజాజ్యోతి):లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కారు పార్టీకి మండలంలో భారీ షాక్ తగిలింది.పార్టీకి చెందిన ఎంపిపి,కొడిమ్యాల సింగిల్ విండో ఛైర్మెన్ స్వర్ణలత రాజ నర్సింగరావు తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు,తాజా మాజీ సర్పంచ్లు నాయకులు పెద్ద ఎత్తున శుక్రవారం రోజున స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కష్ట పడ్డ కార్యకర్తలకు విలువ లేదని పేర్కొన్నారు.పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి అవకాశం ఇస్తూ కష్ట పడి పని చేసిన వారిని నిర్లక్ష్యం చేశారని అన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మకంతో పార్టీలో చేరినట్లు నాయకులు పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పతనం ప్రారంభమైందని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమి చెందడం ఖాయమని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు నారాయణ గౌడ్ ,జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## వాహనాల తనిఖీ

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి) సిరిసిల్ల పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు పట్టణ సీఐ రఘుపతి ఆధ్వర్యంలో వాహనా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.నిబంధనలకు విరుద్ధంగా పోలీస్ సైరన్ లు అధిక శబ్దాలు వచ్చేలా వాహనాలకు సైలెన్సర్లు బిగించే వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, మైనర్ డ్రైవింగ్, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వాహన తనిఖీలో టౌన్ ఎస్ఐ మల్లేశం, ట్రాఫిక్ ఎస్ఐ రమేష్, ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

### కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంబించిన జువ్వాడి



కోరుట్ల ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి: నిజాంబాద్ పార్లమెంటు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపుకు అందరికి కృషి చేయాలని కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నరసింహారావు అన్నారు. శుక్రవారం పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీం కౌన్సిలర్లు ఎంబెరి నాగభూషణం, మోర్తాడ్ లక్ష్మీనారాయణ నాయకులు ఆడెపు మధు మ్యాకల నర్సయ్య, షేర్ నర్సారెడ్డి గుర్రాల ప్రవీణ్, కరుణాకర్, చిట్యాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అపరభగీరధుడు తొలి సీఎం కేసీఆర్‌కు అండగా నిలవండి

**బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి**
**బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి**

హుజురాబాద్ / ప్రజా జ్యోతి : హుజూరాబాద్ టౌన్, ఏప్రిల్26: నాడు సమైక్య రాష్ట్రంలో నీటి బిందెలు, నీళ్ల ట్యాంకర్లు, ఫ్లోరైడ్ సమస్య, ఆడబిడ్డలు నీళ్లు మోయడం జరిగేవని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ లాంటి గొప్ప పథకం తీసుకువచ్చి ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం, ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చి అందరికీ సురక్షిత మంచినీరు ఇచ్చి, ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకున్న అపరభగీరధుడు తొలి సీఎం కేసీఆర్ కు అండగా నిలవాలంటే బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించాలని బీఆర్ఎస్ వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో దొంగ హామీలు ఇచ్చి ప్రజలను బురిడీ కొట్టించిందన్నారు. చల్లగా ముందుకు పోతున్న రాష్ట్రాన్ని ఆగం చేసిన ఈ కాంగ్రెస్ మెడలు వంచి.. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయించాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఖచ్చితంగా గెలవాలన్నారు. చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు రాలేదు గానీ, కాంగ్రెసోళ్ల లూటీలు మొదలైనయ్ అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి యువత ఓట్లు దండుకొని నేడు మేము భృతి గురించి హామీ ఇవ్వలేదని దాటవేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కల్లాల వద్ద ధాన్యం కుప్పలను పెట్టి రైతులు రోజుల తరబడి కొనుగోళ్ల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. కొందరు రైతులకు నేటికి రైతుబంధు రాలేక అప్పులు చేసి తిరిగి కట్టలేక అరిగోస పడుతున్నారని అన్నారు. కాల్వల్లో నీళ్లు లేక ఆలస్యంగా వేసిన పంటలకు చివరి తడి సాగునీరు అందక పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని, గ్రామాల్లో, పట్టణాల్లో తాగునీరు లేక ప్రజలు అరిగోస పడుతున్నారని అన్నారు. నామ మాత్రంగా పలుచోట్లా కొన్న పంటకు కూడా డబ్బులు ఇవ్వడం లేదని రైతులు వాపోతుండగా, కాంగ్రెస్ పాలనలో రైతులు, ప్రజలు ఇన్ని కష్టాలు పడుతుండగా ఇంకా కాంగ్రెస్ కు ఓటెందుకు వెయ్యాలో చెప్పాలన్నారు. ఉద్యమనేతగా కేసీఆర్ నాడు 2003 ఆగస్టు 25 నుంచి ఆగస్టు 30 వరకు కోదాడ నుంచి హాలియా వరకు చేపట్టిన పాదయాత్రను తాజా బస్సుయాత్ర గుర్తుకు తెచ్చిందన్నారు. నాడు పిడికిలెత్తి తమ వెంట నడిచిన కేసీఆర్ కు రైతులు జేజేలు పలుకుతున్నరని, కేసీఆర్ పాలనను గుర్తుకు తెచ్చుకుని సంబరపడుతున్నారన్నారు. పదేండ్లలో రెండేసి పంటలు ఎలా పడించుకోగలిగామో, ఇప్పుడు తొలిపంటకే ఎలాంటి కష్టాలు పడుతున్నామో గుర్తు చేసుకోవాలన్నారు. రెండు దశాబ్దాల క్రితం కేసీఆర్ పాదయాత్ర చేసిన తర్వాత తమ బతుకులు బాగుపడ్డట్టుగానే.. కళతప్పిన తమ బతుకులు ఇప్పుడు మళ్లీ కేసీఆర్ బస్సు యాత్రతో గాడినపడతాయని ప్రజలు ఆశగా ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. వచ్చే నేల(మే)2న సాయంత్రం హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలో సాయంత్రం రోడ్ షోకు పార్టీ అధినేత కేసీఆర్ వస్తారని గుర్తు చేశారు. రోడ్ షో అనంతరం వీనవంకలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న నేతలు, కార్యకర్తలతో మాట్లాడి స్థానిక పరిస్థితులు అడిగి తెలుసుకుంటారని, పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, తరలి వచ్చి కేసీఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయాలన్నారు. అలాగే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజారీటీతో ఎంపీగా గెలిపించాలని రాజలింగారెడ్డి పిలుపు నిచ్చారు.



# బహుజన రాజ్య స్థాపనకోసం.. అలుపెరుగు గని పోరాటం

**బిఎస్ పి కరీంనగర్ ఎంపీ అభ్యర్థి మారేపల్లి మొగిలయ్య**

జమ్మికుంట,ఏప్రిల్ (ప్రజా జ్యోతి ): అతను ఒక రిటైర్డ్ ప్రభుత్వఉద్యోగి, నెలకు వచ్చే పెన్షన్తో హాయిగా కాలక్షేపం చేస్తూ రెస్టు తీసుకునే సమయంలో, సమాజంలో ఏదో మార్పు తీసుకురావాలి తన వంతుగా ప్రజలను చైతన్య పరచాలనే ఉద్దేశంతో బహుజన సమాజ్ పార్టీలో చేరి నిరంతరం బహుజనుల చైతన్యం కోసం శ్రామిస్తూ మాయావతి, కాన్షిరాం అడుగుజాడల్లో నడుస్తూ వెనకబడిన ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న మారేపల్లి మొగిలయ్య స్వగ్రామం మడిపల్లి జమ్మికుంట మండలం, ప్రస్తుతం కరీంనగర్ లోక్ సభ స్థానానికి బిఎస్పీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు.ప్రస్తుతం నడుస్తున్న మతతత్వ పార్టీ బిజెపి దేశంలో అధికారంలోకి వచ్చినట్లయితే రాజ్యాంగాన్ని రద్దు చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల హక్కులను కలరాసి మనువాద ప్రభుత్వం ఏర్పాటు చేసి దేశాన్ని నాశనం చేసే దిశగా అడుగులు పడుతాయని, ప్రజలు మేధావులు గమనించి బహుజన సమాజ్ పార్టీకి ఓటు వేసి బహుజన రాజ్య స్థాపనకు కృషి చేయాలని ఆయన ప్రజలను వేడుకున్నారు. రాజ్యాంగం ప్రమాదంలో పడే అవకాశం ఉన్నందున, రాజ్యాంగ రక్షణ బీఎస్పీ తోటే సాధ్యమని ప్రజలు గమనించాలని వేడుకున్నారు. రానున్న ఎన్నికల్లో కరీంనగర్ లోక్ సభ స్థానంలో బీఎస్పీ విజయకేతనం ఎగరవేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# లోక్ సభ ఎన్నికల సందర్భంగా జిల్లాలో డైనమిక్ తనిఖీలు

**యాబై వెల కంటే ఎక్కువ నగదు తీసుకు వెళ్లారు సరైన ధృవ పత్రాలు కలిగి ఉండాలి**

వేములవాడ, ఎప్రిల్ 26, (ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికల సందర్భంగా వేములవాడ పట్టణంలోని తిప్పపూర్ బస్టాండ్ వద్ద నాకబంధిలో భాగంగా ఏర్పాటు చేసిన వాహన తనిఖీల్లో పాల్గొని సిబ్బందితో కలసి వాహనాల తనిఖీ చేపట్టి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేపట్టాలని సిబ్బందికి అధికారులకి సూచించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి మద్యం, నగదు, మాధకద్రవ్యలు , ప్రలోబపరిచే వస్తువులు సరఫరా కాకుండా జిలా సరిహద్దుల్లో ,పట్టణాల్లో, మండల కేంద్రాల్లో డైనమిక్ తనిఖీలు, నకబంది ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. సీజ్ చేసిన నగదుకు సంబంధించి సరైన ధ్రువ పత్రలు చూపించగా గ్రీవెన్స్ కమిటీకి రెండు రోజుల్లో రిలీస్ చేయడం జరుగుతుందన్నారు.ప్రజలకు విజ్ఞప్తి ఐబై వెలకంటే ఎక్కువ నగదు తీసుకవేళ్ళేవారు సరైన పత్రాలు కలిగి ఉండాలన్నారు. వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ని డిఎస్పీ నాగేంద్రచరి, ఆర్డీవో రాజేశ్వర్, ఎమ్మార్వో మహేష్ తో కలసి పరిశీలించి విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రాచారి, పట్టణ సిఐ వీరప్రసాద్, ఎస్ఐ అంజయ్య, గోపాల్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్.ఐ దిలీప్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# భవన నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్టియు) పట్టణ అధ్యక్షుడి ఎన్నిక



సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి) సిరిసిల్ల పట్టణంలో బైపాస్ రోడ్ లోని ఎల్లమ్మ టెంపుల్ సమీపంలో ఐఎఫ్టియు తెలంగాణ భవన నిర్మాణ సంఘం పట్టణ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుగా కె .విశ్వనాథ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షులు పిల్లి లచ్చయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎసిక మారుతి, ఉపాధ్యక్షులు ధమని మొండయ్య, కోశాధికారి ధూమ్పేట కరుణాకర్ జిల్లా మాజీ అధ్యక్షులు ఈర్ల రాజలింగం అధ్యక్షతన నూతన పట్టణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడిగా బేల్లే కనకరాజు, ఉపాధ్యక్షులుగా జింక శేఖర్ ప్రధాన కార్యదర్శిగా ఆకారపు సుధాకర్, కోశాధికారి కొడుముంజ ఎల్లయ్య, సలహాదారుడు శనిగరపు రాజు బంధాల మధు ఎన్నుకోవడం జరిగింది.

